




ఆడమ్ స్మిత్–అర్థశాస్త్ర పితామహుడు సంపద నిర్వచనం



ఆల్ఫ్రెడ్ మార్షల్–ఆర్థిక వేత్త– శ్రేయస్సు నిర్వచనం



రాబిన్స్ – ఆర్థిక వేత్త
కొరత నిర్వచనం



రాగ్నార్ ఫ్రిష
సూక్ష్మ , స్థూల అర్థ శాస్త్రాలను మొదటగా తెలిపినది



**లార్డ్ వెల్లస్లీ**



**విలియం బెంటింక్**



**వారన్ హేస్టింగ్స్**



**సర్ థామస్ మన్రో**



# అర్థ శాస్త్రము







మాల్థస్
జనాభా సిత్థాంతం




**రాబర్ట్ క్లైవ్**



మహల్ నోబిస్ –ఆదాయం, పంపీణీ జీవనస్థాయిల గురించి నివేదించెను




దాదా బాయి నౌరోజి
సంపద దోపిడి ని తెలిపెను




మానవాభివృద్ధి సూచిక (H.D.I) ను తెలిపిన ఆర్థిక శాస్త్రవేత్త అమర్త్య సేన్



**భారత కరెన్సీ గుర్తు**



ఆర్థిక పీల్చిపేత / ఎకనమిక్ డ్రైన్ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది
D.R.గాడ్గిల్



J.M. కీన్స్
నిరుద్యోగాల మధ్య భేదాన్ని గుర్తించెను

# 1. భారతదేశ ఆర్థిక వ్యవస్థ లక్షణాలు

1. ఈస్టిండియా కంపెనీ రాజకీయాధికారాన్ని చేజిక్కించుకున్న సంవత్సరం **1757.**
2. భారతదేశంలో బ్రిటీష్ వారు అడుగుపెట్టక ముందు స్వయం సంపూర్ణ గ్రామీణ సామూహిక గణతంత్ర రాజ్యాలు ఇక్కడ ఉండేవి. గ్రామ ప్రజలలో వ్యవసాయ దారులు, వృత్తి పనివారు, దాసులు మరియు **గ్రామాధికారులు** ఉండేవారు.
3. 2001 ప్రకారం గ్రామీణ జనాభా శాతం **72.22%,** పట్టణ జనాభా **27.78%.**
4. 1991 ప్రకారం భారత దేశ గ్రామీణ జనాభా 629 మిలియన్లు.
5. **పట్టణీకరణ** అనగా పట్టణాల పెరుగుదుల.
6. ఆర్థిక పీల్చిపేత / ఎకనమిక్ డ్రైన్ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది **D.R.గాడ్గిల్.**
7. సంపద దోపిడి /ఆర్థిక సంపదను కొల్లగొట్టడం/ ఎకనమిక్ ప్లండర్ సిద్ధాంతాన్ని ప్రతిపాదించినది **దాదాబాయి నౌరోజీ.**
8. ఎలక్ట్రానిక్ వస్తువులు, కంప్యూటర్లు ఇంజనీరింగ్ వస్తువులు **వ్యవస్థీకృత** రంగానికి చెందినది.
9. **కుటీర పరిశ్రమలు, అగరు బత్తీల తయారి, బీడీల తయారీ, హస్తకళలు, చేనేత** అవ్యవస్థీకృత రంగం లోనివి.
10. శ్రమ ద్వారా, పని ద్వారా పొందిన ఆదాయం **సంపాదిత ఆదాయం** .
11. సంపద, ఆస్తుల నుండి పొందిన ఆదాయం **అసంపాదిత ఆదాయం** .
12. ఉత్పత్తి సాధనాల యాజమాన్యం ప్రైవేటు వ్యక్తుల చేతులతో ఉంటే అది **పెట్టుబడిదారి ఆర్థికవ్యవస్థ.**
13. సప్లయ్, డిమాండ్ శక్తులు ధరల స్థాయిని నిర్ణయించే వ్యవస్థ **పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ.**
14. ప్రధాన ఉత్పత్తి రంగాలలో పెద్ద సంఖ్యలో ప్రైవేటు వాణిజ్య సంస్థలుండుటను **పెట్టుబడిదారి ఆర్థిక వ్యవస్థ** అంటారు.
15. ఆర్థిక వ్యవస్థలో వస్తు ఉత్పత్తి సరఫరాను సేవలను ప్రభుత్వం నిర్వహించడాన్ని **సామ్యవాద ఆర్థిక వ్యవస్థ** అంటారు.
16. కేంద్రీకృత ప్రణాళిక వ్యవస్థ **సామ్యవాద** ఆర్థిక వ్యవస్థలో ఉంటుంది.
17. సామ్యవాద ఆర్థిక వ్యవస్థ కలిగి ఉన్న దేశాలు **చైనా, రష్యా.**
18. భారత ఆర్థిక వ్యవస్థ **మిశ్రమ ఆర్థిక వ్యవస్థ.**
19. **రైత్వారీ** పద్ధతిలో భూమి విడి విడి వ్యక్తులకు చెంది వుంటుంది.
20. **లార్డ్ కారన్ వాలీసు** జమీందారీ వ్యవస్థను ప్రోత్సహించెను.
21. **మహల్వారీ వ్యవస్థ**లో భూమి, ప్రభుత్వానికి పన్నుకట్టే ఒక చిన్న కుటుంబాల సమూహ యాజమాన్యంలో ఉంటుంది.
22. ప్రభుత్వ యాజమాన్యంలో నడిచేవి **ప్రభుత్వ రంగం/ పబ్లిక్ రంగ** సంస్థలు.
23. బ్యాంకులు, భీమా సంస్థలు **ప్రభుత్వ** రంగంలో ఉన్నాయి.
24. వరి **ఖరీఫ్** కాలపు పంట.
25. గోధుమ **రబీ** కాలపు పంట.
26. **నైరుతి** ఋతుపవన కాలం జూన్–సెప్టెంబరు.
27. **మహల్ నోబిస్** కమిటీ ఆదాయం, పంపిణీ జీవనస్థాయిల గురించి నివేదించెను.
28. మొదటి పారిశ్రామిక తీర్మానం చేసిన సంవత్సరం **1948.**
29. రెండవ పారిశ్రామిక తీర్మానం చేసిన సంవత్సరం **1956.**
30. నూతన పారిశ్రామిక తీర్మానం చేసిన సంవత్సరం **1991.**
31. భూ ఒడంబడిక పద్ధతులు : **1. జమీందారీ వ్యవస్థ.** **2. మహల్వారీ వ్యవస్థ.** **3. రైత్వారీ వ్యవస్థ.**

## ప్రశ్నలు – జవాబులు

**1. వ్యవస్థీకృత రంగం అనగానేమి ? ఉదాహరణ నిమ్ము.**

జ. **వ్యవస్థీకృత రంగం:** ఒక నిర్వచనీయమైన పద్ధతిలో ఉత్పత్తి, ఉపాధికల్పనలున్న భారీ పరిశ్రమ, వ్యవసాయ రంగాలను వ్యవస్థీకృత రంగం అంటారు.

ఉదాహరణకు 1. ఇంజనీరింగ్ వస్తువులు.
2. టీ.వి.లు.
3. కంప్యూటర్‌ల తయారీ.


**2. అవ్యవస్థీకృత రంగం అనగానేమి?**

జ. **అవ్యవస్థీకృత రంగం:** ఒక నిర్వచనీయమైన పద్ధతిలో ఉత్పత్తి , ఉపాధి కల్పనలు లేని కుటీర పరిశ్రమలను అవ్యవస్థీకృత రంగం అంటారు.


ఉదాహరణకు 1. చేతి పనులు
2. బీడీల తయారీ
3. అగరబత్తీ తయారీ.



Economic wealth



D. R. గాడ్గిల్



లార్డ్ కారన్ వాలీస్




ఇంగ్లీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ గుర్తు



వారెస్ హేస్టింగ్స్

**3. పట్టణీకరణ లేక నగరీకరణ అనగానేమి?**
జ. **పట్టణీకరణ:** పట్టణ జనాభా పెరగడాన్ని పట్టణీకరణ అంటారు.
నగర జనాభా పెరగడాన్ని నగరీకరణ అంటారు.




**4. సంపాదిత ఆదాయం అనగానేమి?**
జ. **సంపాదిత ఆదాయం :** శ్రమ ద్వారా, పని ద్వారా పొందిన ఆదాయాన్ని సంపాదిత ఆదాయం అని అంటారు.

**5. అసంపాదిత ఆదాయం అనగానేమి?**
జ. **అసంపాదిత ఆదాయం :** సంపద, ఆస్తుల నుండి పొందే ఆదాయాన్ని అసంపాదిత ఆదాయం అంటారు.

**6. విభిన్న ఆర్థిక వ్యవస్థల్ని వివరించండి?**
జ. **విభిన్న ఆర్థిక వ్యవస్థలు:** ఆర్థిక వ్యవస్థలు మూడు రకాలు. అవి
I. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ. II. సామ్యవాద ఆర్థిక వ్యవస్థ. III. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ.

**I. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ:**
1. వస్తువుల ఉత్పత్తి, సరఫరాలను ప్రైవేటు వ్యక్తులు నిర్వహిస్తే దానిని పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ అని అంటారు.
2. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో లాభార్జన ప్రధాన ధ్యేయంగా ఉంటుంది.
3. సప్లయ్ మరియు డిమాండ్‌లు నందు ధరను నిర్ణయిస్తాయి.
4. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ గల దేశాలకు ఉదాహరణ అమెరికా, ఇంగ్లాండు.



భారత స్థూల జాతీయోత్పత్తి

**II. సామ్యవాద ఆర్థిక వ్యవస్థ:**
1. వస్తువుల ఉత్పత్తి, సరఫరాలను ప్రభుత్వం నిర్వహిస్తే దానిని సామ్యవాద ఆర్థిక వ్యవస్థ అని అంటారు.
2. ఇందు సాంఘిక సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం.
3. సామ్యవాద ఆర్థిక వ్యవస్థలో కేంద్రీకృత ప్రణాళికా వ్యవస్థ అమలులో ఉంటుంది
4. సామ్యవాద ఆర్థిక వ్యవస్థ గల దేశాలకు ఉదాహరణ రష్యా, చైనా.




**III. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ:**
1. వస్తువుల ఉత్పత్తి, సరఫరాలను ప్రభుత్వం మరియు ప్రైవేటు వ్యక్తులు నిర్వహిస్తే దానిని మిశ్రమ ఆర్థిక వ్యవస్థ అని అంటారు.
2. ప్రధాన పరిశ్రమలను, సేవల్ని ప్రభుత్వమే నిర్వహిస్తుంది.
3. మిశ్రమ ఆర్థిక వ్యవస్థ గల దేశాలకు ఉదాహరణ భారతదేశం.

**7. బ్రిటీషు పాలనా కాలంలో భారత ఆర్థికవ్యవస్థ లక్షణాలేమిటి?**
జ. **బ్రిటీషు పాలనా కాలంలో భారత ఆర్థికవ్యవస్థ లక్షణాలు:**
1. బ్రిటీషువారి పాలనా కాలంలో భారతదేశం యొక్క వనరులు దోపిడీకి గురైనవి.
2. దీనిని D.R. గాడ్గిల్ "ఆర్థిక పీల్చివేత" అన్నారు.
3. దాదాబాయినౌరోజి "ఆర్థిక సంపదను కొల్లగొట్టడం" అన్నారు.
4. భారతదేశం బ్రిటీషువారికి ఒక వలస దేశంగా ఉండిపోయింది.
5. భారతదేశంలో చౌక ధరలకు ముడి పదార్థాలను కొని, బ్రిటన్‌లో వస్తువులను తయారు చేసేవారు. వాటిని తిరిగి భారతదేశంలో ఎక్కువ ధరలకు అమ్మేవారు.
6. యంత్రాలతో తయారైన బ్రిటీషు వస్తువుల ధాటికి భారతీయ వస్త్ర పరిశ్రమలు నిలవలేక పోయాయి.
7. అందువల్ల భారతీయ హస్తకళలు, చేతివృత్తులు నశించాయి.
8. బ్రిటీషువారు తమ వస్తు ఎగుమతులను ప్రోత్సహించేవారు.
9. భారతీయ వస్త్ర పరిశ్రమలను అణచి వేశారు.
10. వ్యవసాయం వాణిజ్య పద్ధతిలో కొనసాగింది.
11. భారతదేశపు జాతీయ ఆదాయానికి నష్టం వాటిల్లింది.
12. దీని ఫలితంగా తలసరి ఆదాయం తగ్గింది.
13. పేదరికం, నిరుద్యోగం ఎక్కువయ్యాయి.



హస్త కళలు



ఇంజనీరింగ్ వస్తువులు

**8. ఆదాయం, సంపదలలో అసమానతలకు కారణాలు వివరించండి?**
జ. **ఆదాయం, సంపదలలో అసమానతలకు కారణాలు**
1. **సంపాదనా సామర్థ్యం:** వ్యక్తుల సామర్థ్యాల్లో తేడాలుండుట వల్ల వారి జీతాలలో తేడాలున్నాయి.
2. **ఆస్తి హక్కు:** ఆస్తిహక్కు వల్ల ధనికులు తమ సంపదను తమ సంతానానికి అందించగలుగుతారు.
3. **విద్యాస్థాయి:** విద్యాస్థాయిలోని అంతరాల వల్ల ఆదాయ అసమానతలు ఏర్పడతాయి.
4. **గమన శీలత:** సంపాదనకు వేరే చోటికి వెళ్ళేవారికి, వెళ్ళనివారికి మధ్య ఆదాయంలో అసమానతలు కలవు.
5. **ఎంచుకొన్న రంగాలు:** ఎంచుకొన్న రంగాల వల్ల కూడా ఆదాయ అసమానతలేర్పడును.
6. **వ్యవసాయరంగం:** వ్యవసాయరంగంపై ఆధారపడ్డ వారిలో ఆదాయం తక్కువ.
7. **పారిశ్రామిక రంగం:** పారిశ్రామిక రంగం పై ఆధారపడ్డవారిలో ఎక్కువ.
8. **అసమాన అవకాశాలు:** అవకాశాల్లో అసమానతల వల్ల కూడా ఆదాయంలో అసమానతలేర్పడును.



కొవ్వొత్తుల తయారీ



పట్టణీకరణ

K. S. BOOKS BY K. SURESH - 9441775926